

# చీకటి వెలుగు

సామాజిక రాజకీయ అధ్యాత్మిక సాయంకాలపు దిన పత్రిక

నల్లగొండ, హైద్రాబాద్ | సంపుటి : 19 | సంచిక :106 | ఎడిటర్ : కంది సూర్యనారాయణ | 01-09-2026 మంగళవారం | పేజీలు : 4 | వెల : రూ. 3



చీకటి వెలుగు దినపత్రిక

భాస్కర వాణి దిన పత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జీలు, ఫొటోగ్రాఫర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండల రిపోర్టర్లు, డీటీపీ ఆపరేటర్లు కావలెను

ఎడిటర్ :
కంది సూర్యనారాయణ
సెల్ : 9848052327


## కృష్ణా జలాల దోపిడీపై సీఎం
# రేవంత్ రెడ్డి మౌనం..
### తెలంగాణకు తీరని ద్రోహం:మాజీ మంత్రి హరీశ్ రావు



వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తుంటే.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోద్యం చూస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏపీ అడ్డగోలుగా నీటి దోపిడీకి పాల్పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నోరు మెదపకపోవడం తెలంగాణ రైతాంగానికి చేస్తున్న తీరని ద్రోహమని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా హరీశ్ రావు చేసిన పోస్టులో రాష్ట్ర ప్రభుత్వం, కేఆర్ఎంబీ తీరును తీవ్రంగా తప్పుబట్టారు.నీటి కేటాయింపులు లేకున్నా.. వరద జలాలు రాకున్నా.. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి చోద్యం చూస్తుండటం తెలంగాణకు తీరని ద్రోహం.ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే.. మరోవైపు ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోంది.ఒకవైపు కృష్ణా బేసిన్‌లో భాగమైన బీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టులు ఎండిపోతుంటే.. మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ, యదేచ్ఛగా నీటిని తరలిస్తోంది.మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ కుడి కాల్వ.. ఇప్పుడు వెలిగొండ! తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలిస్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ సహా తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తీరని ద్రోహం ఇది. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను మన పొలాలకు మళ్లించాల్సిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏపీకి పరోక్షంగా ఎందుకు సహకరిస్తున్నారు? ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన - మిగతా3లో

## అభివృద్ధి, సంక్షేమానికి ఎక్కడా
# కొరత రానివ్వం..
### రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా..:మంత్రి పొంగులేటి



**మహబూబాబాద్:**సోమవారం నాడు మహబూబాబాద్ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. అయన వెంట మంత్కరి సీతక్క, , ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, బలరాం నాయక్ , ఎమ్మెల్యే లు మురళి నాయక్ , కే.ఎల్. నాగరాజు , జిల్లా కలెక్టర్ , స్థానిక ప్రజాప్రతినిధులు, వున్నారు. మంత్రి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కేసముద్రంలో రూ.1.90 కోట్లతో నిర్మించిన 33/11**kv** విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభోత్సవం, ఆదే విధంగా రూ. 6 కోట్ల తో కేసముద్రం మండలంలో మున్సిపాలిటీ భవన సముదాయ నిర్మాణానికి రూ. 2.25 కోట్లతో ఇనుగుర్తి, రూ. 2.25కోట్లతో సీరోలు, రూ. 2.25 కోట్లతో దంతాలపల్లి మండలాలకు సంబంధించిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో గత రెండున్నర సంవత్సరాల క్రితం ఏర్పడిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా అభివృద్ధి, సంక్షేమాన్ని ఏమాత్రం తగ్గించకుండా సమపాలలో ముందుకు తీసుకెళుతున్నాం. తెలంగాణను అన్నిరంగాల్లో అగ్ర పథంలో నిలపడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## 'పుట్టింటి నుంచే బయటకు పంపారు'..
# సభలో బోరున విలపించిన కవిత

- బీఆర్ఎస్ సస్పెన్షన్‌పై భావోద్వేగానికి గురైన కవిత
- సభలో కన్నీటి పర్యంతమైన కవిత
- "కవిత సీఎం" అంటూ కార్యకర్తల నినాదాలు
- కొత్త పార్టీ పెట్టడానికి కారణాలు వివరించిన కవిత
- తీహార్ జైలుకు పంపిన వారికి ఎన్నికల్లో సమాధానమిస్తామని ప్రతిన



బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేయడంపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత భావోద్వేగానికి గురయ్యారు. పార్టీ కోసం తనను జైలుకు పంపారని పెద్ద నాయకులే చెప్పారని గుర్తు చేశారు. ఆ తర్వాత అదే పార్టీ నుంచి తనను బయటకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. "నాతో ఎందుకు ఇలా చేయాలి?" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.నిజామాబాద్‌లో నిర్వహించిన తన పార్టీ పాంచజన్య సభలో కవిత మాట్లాడారు. సొంతంగా పార్టీ పెట్టిన తర్వాత తొలిసారి నిజామాబాద్ గడ్డపై అడుగుపెట్టిన ఆమె.. బీఆర్ఎస్ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. కన్నీళ్లు పెట్టుకున్నంత మాత్రాన తాను పిరికిదాన్ని కాదన్నారు. అవి బాధ, ఆవేశంతో వచ్చిన కన్నీళ్లని చెప్పారు.కవిత బోరున విలపించడంతో సభలో ఉన్న మహిళలు సైతం కంటతడి పెట్టుకున్నారు. కార్యకర్తలు "కవిత సీఎం.. సీఎం" అంటూ నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు.తెలంగాణలో ఇంకా ఎన్నో మంచి పనులు చేయాల్సి ఉందని కవిత చెప్పారు. అందుకే కొత్త పార్టీ పెట్టానన్నారు. తనను పుట్టింటి నుంచి బయటకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఆర్నెల్లు జైలులో - మిగతా3లోం

## 40కి పైగా స్టేషన్ల పునర్నిర్మాణంతో తెలంగాణ రైల్వేల
# దశ మారుతుంది

### కిషన్ రెడ్డి



**హైదరాబాద్, :**రూ.27 కోట్ల వ్యయంతో వేగంగా జరుగుతున్న వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. తెలంగాణవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా వికారాబాద్, తాండూర్, నాంపల్లి, సికింద్రాబాద్, చర్లపల్లి, మౌలాలి వంటి దాదాపు 40కి పైగా రైల్వే స్టేషన్లను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.వికారాబాద్ ప్రాంత వాసుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎస్కలేటర్, 2 లిఫ్టులు, నూతన వెయిటింగ్ హాల్, విఐపి లాంజ్, అధునాతన పార్కింగ్ వసతులతో ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో రైల్వే రంగానికి భారీగా నిధులు కేటాయిస్తూ అనేక వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ట్రాక్‌లరెట్టింపు, మూడో, నాలుగో మార్గాల తవ్వకం పనులు జోరుగా సాగుతున్నాయని తెలిపారు. తెలంగాణలో 100 శాతం రైల్వే విద్యుదీకరణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని - మిగతా3లో



## ఇరాన్ అధ్యక్షుడితో
# మోదీ భేటీ..
### యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి చర్చలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:**కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఫిబ్రవరిలో ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత మోదీ, పెజెష్కియాన్ ముఖాముఖిగా సమావేశం కావడం ఇదే తొలిసారి.ఇరువురు నేతలు ఏ అంశాలపై చర్చించారనే విషయం పూర్తిగా వెల్లడికాలేదు. అయితే హర్మూజ్ జలసంధిపై ఇరాన్ విధించిన దిగ్బంధం చర్చల్లో ప్రస్తావనకు వచ్చి ఉండొచ్చని తెలుస్తోంది. కిర్గిజిస్థాన్ పర్యటన తొలి దశలో మోదీతో పెజెష్కియాన్ సమావేశమై చర్చలు జరిపినట్లు భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం తెలిపింది.బిష్కెక్ - మిగతా3లో

## బీజేపీ ఆఫీస్‌పై దాడి..
## కాంగ్రెస్‌పై
# బండి సంజయ్ ధ్వజం



**హైదరాబాద్, ఆగస్టు 31 :** హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ పనిచేస్తోందా? అని నిలదీశారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్‌పై దాడి చేస్తుంటే పోలీసులు తమాషా చూస్తున్నారా? అని ధ్వజమెత్తారు.

**కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా?..**

కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా? అని బండి సంజయ్ మండిపడ్డారు. భాగ్యనగరం - మిగతా3లో

## గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా
# హైదరాబాద్..
### ప్రముఖ యూనివర్సిటీలతో తెలంగాణ సర్కార్ చర్చలు

**హైదరాబాద్, ఆగస్టు 31 :** హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. హైదరాబాద్‌లో త్వరలో యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. భారత్ ఫ్యూచర్ సిటీలో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటుపై నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ పరిశీలించనుంది. ప్రభుత్వ, కార్పొరేట్ ఉన్నతాధికారుల కోసం హైదరాబాద్‌లో షార్ట్‌టర్మ్ కోర్సులు నిర్వహించేందుకు హార్వర్డ్ యూనివర్సిటీ ఆసక్తి చూపుతోంది. తెలంగాణలో ఇండస్ట్రీకి అనుగుణంగా భవిష్యత్తు విద్యా విధానాలను వర్జీనియా టెక్ తీసుకురానుంది. హైదరాబాద్‌లో కోర్సులు, ఆఫ్‌షోర్ క్లాస్‌రూమ్‌లపై ఎల్ఎస్ఈ, ఎస్ఓఏఎస్ పరిశీలించనుంది. రాష్ట్రంలో షేర్డ్ రీసెర్చ్ సెంటర్లు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుపై ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆసక్తి చూపిస్తోంది. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల నిపుణులైన అధ్యాపకులతో హైదరాబాద్‌లో ప్రత్యేక ఉన్నత విద్యా కోర్సులు ఏర్పాటు చేయనుంది. ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్, ఎంఐటీ, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్‌తో తెలంగాణ ప్రతినిధుల కీలక చర్చలు జరుపుతోంది. డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో త్వరలో షార్ట్‌టర్మ్, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించనుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల తెలంగాణ లక్ష్యానికి ప్రపంచ స్థాయి విద్యాసంస్థల భాగస్వామ్యం ఉపయోగపడనుంది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో గ్లోబల్ ఎడ్యుకేషన్‌పై ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేయనుంది. యువతకు ప్రపంచ స్థాయి విద్య, నైపుణ్యాలు అందించడమే లక్ష్యంగా చర్చలు చేపడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని
## ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి..



**హైదరాబాద్:** మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ బ్రిడ్జిని రూ.52 కోట్ల వ్యయంతో 400 మీటర్ల పొడవుతో నిర్మించగా.. సీఎం నేడు (సోమవారం) ప్రారంభోత్సవం చేశారు. మూసీ నదిలో లక్షా యాభై వేల క్యూసెక్కుల వరద వచ్చినా ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పటిష్ఠంగా దీనిని నిర్మించారు. ఈ బ్రిడ్జితో అంబర్‌పేట, మూసారాంబాగ్ ప్రాంతాలకు ప్రయాణాలు సులభం కానున్నాయి. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, శ్రీ గణేశ్, నవీన్ యాదవ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాల దోపిడీపై సీఎం రేవంత్ రెడ్డి మౌనం..

- మొదటి పేజీ తరువాయి

KRMB సైతం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గం. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన సంస్థే ప్రేక్షకపాత్ర పోషిస్తే.. రాష్ట్ర నీటి హక్కులను ఎవరు కాపాడాలి? కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు వెంటనే స్పందించాలి. ఖ=వీదీపై ఒత్తిడి తెచ్చి, తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపి, ఆయకట్టుకు నీటి సరఫరా జరిగేలా చూడాలని దీ=ూ పక్షాన డిమాండ్ చేస్తున్నాం

## బీజేపీ ఆఫీస్‌పై దాడి.. కాంగ్రెస్‌పై బండి సంజయ్ ధ్వజం

- మొదటి పేజీ తరువాయి

నడిబొడ్డున ఉన్న జాతీయ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి రక్షణ కల్పించే బాధ్యత మీకు లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. యూత్ కాంగ్రెస్ నేతలు అరాచకం సృష్టిస్తోంటే అక్కడ పోలీసులెందుకు లేరు? అని నిలదీశారు. పోలీసుల వైఫల్యానికి మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తమ సహనాన్ని చేతగానితనంగా భావిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. ఖబడ్దార్ కాంగ్రెస్ నేతల్లారా.... తాము తలుచుకుంటే బయట తిరగలేరని బండి సంజయ్ హెచ్చరించారు.

**యూత్ కాంగ్రెస్ నేతల చర్యకు మించి ప్రతి చర్యలు..**

ఈ ఘటనకు కారణమైన వారిని అరెస్ట్ చేసి చట్టం ముందు సాయంత్రంలోపు నిలబెట్టాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ నేతల చర్యకు మించి ప్రతి చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. బీజేవైఎం కార్యకర్తలు తలుచుకుంటే యూత్ కాంగ్రెస్ నేతలు బయట తిరగలేరని మందలించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ నాయకత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ కార్యాలయాలను బీజేపీ శ్రేణులు దిగ్బంధిస్తారని హెచ్చరించారు. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

పోలీసు ఉన్నతాధికారులకు బండి సంజయ్ ఫోన్..

యూత్ కాంగ్రెస్ నేతలు బీజేపీ ఆఫీస్‌పై చేసిన దాడిపై తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి ఆరా తీశారు. బీజేపీ ఆఫీస్ వద్ద ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం చేసి, కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్‌పై దాడి చేస్తుంటే ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులను వివరణ కోరారు. తక్షణమే ఈ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## 40కి పైగా స్టేషన్ల పునర్నిర్మాణంతో తెలంగాణ రైల్వేల దశ మారుతుంది

- మొదటి పేజీ తరువాయి

చెప్పారు. రైలు ప్రయాణ రక్షణ కోసం దేశీయంగా అభివృద్ధి చేసిన 'కవచ్', 'కవచ్ 2.0' (ఖూూవాూజ౹ 2.0) భద్రతా పరిజ్ఞానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. హైదరాబాద్ నుంచి ప్రస్తుతం 5 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తూ వేగవంతమైన ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తున్నాయని తెలిపారు.కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే తయారీ కేంద్రం (రైల్ తయారీ యూనిట్) పనులు చివరి దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రధాని మోదీ చేతుల మీదుగా దీని ప్రారంభోత్సవం జరుగుతుందని కిషన్ రెడ్డి వెల్లడించారు. భవిష్యత్తులో హైదరాబాద్‌ను బెంగళూరు, చెన్నై, పూణే నగరాలతో అనుసంధానించే బుల్లెట్ రైలు సర్వీసులు రానున్నాయని పేర్కొన్నారు.ఇవి ఈ ప్రాంతాల్లో పారిశ్రామిక ప్రగతిని వేగవంతం చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలను నివారిస్తాయని స్పష్టం చేశారు. తెలంగాణలో ముఖ్యమైన రైల్వే జంక్షన్లలో వికారాబాద్ ఒకటని, రైల్వే అభివృద్ధితో పాటు వికారాబాద్ జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు.

## 'పుట్టింటి నుంచే బయటకు పంపారు'.. సభలో బోరున విలపించిన కవిత

- మొదటి పేజీ తరువాయి

ఉండి వచ్చినప్పుడు పుట్టినిల్లు ఆదరించలేదన్నారు. అదే సమయంలో తన అత్తమామలు ఒక్క మాట కూడా అనకుండా కడుపులో పెట్టుకుని కన్నబిడ్డలా చూసుకున్నారని చెప్పారు.ఏ తప్పూ చేయని తనను తీహార్ జైలుకు పంపిన వారికి ఎన్నికల్లో గెలుపుతో సమాధానం చెబుతానన్నారు. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కొత్త రాజకీయ శక్తి అవసరమని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నిజామాబాద్ జిల్లాలో ఒక్క ఎకరానికైనా నీళ్లు వచ్చాయా? అని ప్రశ్నించారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన వారిని నిలదీసేందుకు బీఆర్ఎస్ ఎందుకు వెనక్కి తగ్గుతోందని ప్రశ్నించారు. తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని ప్రజలను కోరారు.

## ఇరాన్ అధ్యక్షుడితో మోదీ భేటీ..

- మొదటి పేజీ తరువాయి

బయలుదేరే ముందు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని చెప్పారు. అయితే తమపై జరిగే దాడులకు బలంగా, దృఢంగా స్పందిస్తామని స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో అస్థిరత అన్ని దేశాలకు నష్టమేనని అన్నారు. ఆర్థిక, భద్రతా లక్ష్యాల కోసం దేశాల మధ్య సహకారం అవసరమని పేర్కొన్నారు.అర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తోనూ మోదీ భేటీ అయ్యారు. రక్షణ, ఆర్థికం, ఔషధాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సంస్కృతి, విద్య రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచే అంశాలపై చర్చించారు. పశ్చిమాసియాలో పరిస్థితితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. అర్మేనియాతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు.తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ భేటీ కానున్నారు. కిర్గిజిస్థాన్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ఆరో ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవంలోనూ మోదీ పాల్గొననున్నారు

## 100 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్టేడియం

**హైదరాబాద్, ఆగస్టు 31:**హైదరాబాద్ క్రీడా రంగంలో మరో భారీ ప్రాజెక్ట్‌కు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ స్టేడియంలో 1.32 లక్షలకుపైగా ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యం ఉండేలా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా ఉన్న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంతో పోటీ పడనుంది.ఈ భారీ స్టేడియాన్ని రంగారెడ్డి జిల్లాలోని ముచ్చెర్ల సమీపంలోని భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో హైదరాబాద్‌కు కీలక పట్టణ విస్తరణ కేంద్రంగా మారనున్న ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే ప్రణాళికల్లో భాగంగా ఈ స్టేడియాన్ని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ప్రధాన రహదారి మార్గాలతో అనుసంధానం ఉండేలా ప్రాజెక్ట్‌ను రూపొందించనున్నారు. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సులభంగా చేరుకునే విధంగా కనెక్టివిటీని అభివృద్ధి చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం.స్టేడియం నిర్మాణానికి సంబంధించిన పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఏడాది డిసెంబర్‌లో శంకుస్థాపన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే తుది తేదీ, నిర్మాణ సంస్థ, పూర్తి ప్రాజెక్ట్ షెడ్యూల్ వంటి అంశాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ప్రభుత్వం భూమిని సమకూర్చనుండగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్మాణం, నిర్వహణకు నిధులు సమకూర్చే ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. ఈ మోడల్‌పై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. క్రికెట్ స్టేడియంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీలో మరిన్ని క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.

# నిమ్మ ధరలు... పైపైకి...

**హైదరాబాద్, ఆగస్టు 31:**పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు నిత్యావసర వస్తువుల ధరల భారం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటికే వంట నూనెలు, ఇతర నిత్యావసర వస్తువులు ధరలు భారీగా పెరగ్గా.. చక్కెర, ఉల్లిపాయల ధరలు కూడా పెరిగాయి.. తాజాగా.. ఈ బాటలో నిమ్మకాయ కూడా చేరింది. నిమ్మ ధరలుసైతం ఒక్కసారిగా పెరిగాయి.తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ మార్కెట్లో ఉల్లి, పంచదార ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో రోజువారీ కిరాణాల ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. గతంలో కిలో రూ.25 నుంచి రూ.35 మధ్య లభించిన ఉల్లిపాయలు.. ప్రస్తుతం.. కిలో రూ.55 నుంచి రూ.70 వరకు చేరింది. అలాగే చెక్కర ధర కూడా పెరిగింది. గతంలో కిలో చెక్కర రూ.45 నుంచి రూ.48 వరకు ఉండగా.. ప్రస్తుతం కిలో చెక్కర రూ. 65 నుంచి రూ. 70కి పెరిగింది. ఇదేబాటలో నిమ్మకాయ కూడా చేరింది. నిమ్మకాయ ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి.ఎకనామిక్స్ ఆన్‌లైన్ కోర్సులు ఎంచుకోవడంనిమ్మకాయల ధరలకు రెక్కలొచ్చాయి. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పంట దిగుబడులు తగ్గడం, మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేకపోవడంతో ధరలు పెరిగాయి. ఏప్రిల్, మే నెలల్లో డజను ధర రూ. 100 పలికింది. జూన్, జులై నెలల్లో రూ.30 నుంచి రూ. 40వరకు చేరింది. అయితే, నాలుగైదు రోజుల నుంచి నిమ్మ ధర రికార్డు స్థాయిలో పెరగడమే కాకుండా ఏకంగా డజను రూ. 120కు చేరడంతో వినియోగదారులు బెంబెలెత్తుతున్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు పెరగడంతో అల్లాడుతున్న వినియోగదారునికి ఆకాశాన్నంటుతున్న నిమ్మ ధరలు శరాఘాతంగా మారాయి.



# మాజీ ఓఎస్డీ సుమంత్ పిటిషన్‌పై వాదనలు.. విచారణ వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 31** : తెలంగాణ మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ పిటిషన్‌పై రాష్ట్ర హై కోర్టులో ) ఈరోజు (సోమవారం) విచారణ జరిగింది. సుమంత్ తరుపున సీనియర్ న్యాయవాది వంశీధర్ రెడ్డి న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ కేసు పూర్తిగా రాజకీయ కుట్రలో భాగంగా పెట్టినదని చెప్పుకొచ్చారు. సుమంత్‌పై ఫిర్యాదు చేసిన హరికృష్ణ అనే వ్యక్తిపైనే 5 ఫిర్యాదులు ఉన్నాయని ప్రస్తావించారు. హరికృష్ణకు పలువురి పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేయడం అలవాటని సుమంత్ తరఫు న్యాయవాది వంశీధర్ రెడ్డి ఆరోపించారు. అందుకే హరికృష్ణపై ఈ కేసుతో సంబంధం లేని వారు వివిధ చోట్ల 5 ఫిర్యాదులు చేశారని తెలిపారు. ఈ కేసులో హత్యాయత్నం బీఎన్ఎస్ నంబర్- 109 సెక్షన్ ఎలా వర్తిస్తుంది.? అని అడిగారు. రాష్ట్రంలో ఇప్పుడు మంత్రి కొండా సురేఖ వ్యవహారం నడుస్తోండటంతో కావాలనే సుమంత్‌పై ఈ కేసును కొంతమంది పెట్టించారని ఆరోపించారు. ఈ ఘటన జరిగిన 22 రోజుల తర్వాత పోలీసులను సుమంత్ ఆశ్రయించాడని సుమంత్ తరఫు న్యాయవాది వంశీధర్ రెడ్డి చెప్పారు.

**సుమంత్ పిటీషన్‌పై విచారణ రేపటికి వాయిదా**

అయితే, కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ పిటీషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు రేపటికి (మంగళవారానికి) వాయిదా వేసింది. జూబ్లీహిల్స్ పీఎస్‌లో సుమంత్‌పై నమోదైన కేసును కొట్టివేయాలంటూ పిటీషన్ దాఖలైన విషయం తెలిసిందే. రాజకీయ కారణాలతో తప్పుడు ఫిర్యాదు చేశారని సుమంత్ తరఫు న్యాయవాది వంశీధర్ రెడ్డి తెలిపారు. ఈ కేసు దర్యాప్తునకు




సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని సుమంత్ న్యాయవాది చెప్పారు. ఫిర్యాదు మేరకే ఈ కేసు నమోదు చేశామని ఏసీపీ జితేందర్ రావు పేర్కొన్నారు.

**సుమంత్‌పై మొదట కేస్ నమోదు చేయలేదు: పప్పు నాగేశ్వర్‌రావు**

ఈ కేసులో బాధితుడు హరికృష్ణ తరపున పప్పు నాగేశ్వర్‌రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. ఈ వ్యవహారంలో సుమంత్‌పై మొదట పోలీసులు కేసు నమోదు చేయలేదని అన్నారు. సుమంత్ బ్యాక్ గ్రౌండ్ చూసి జూబ్లీహిల్స్ పోలీసులు మొదట కేసు నమోదు చేయలేదని చెప్పారు. ఈ వ్యవహారంలో ఓ ఇన్‌స్పెక్టర్ కూడా సస్పెండ్ అయ్యారని ప్రస్తావించారు. బాధితుడి చేతులు, కాళ్లపై రాడ్లతో సుమంత్ దాడి చేశాడని పప్పు నాగేశ్వర్‌రావు ఆరోపించారు. బాధితుడి నివాసం మేడిపల్లిలో ఉండటంతో అక్కడ ఫిర్యాదు చేశాడని పప్పు నాగేశ్వర్‌రావు అన్నారు. అక్కడ జీరో ఫీ×= నమోదు చేసి మళ్లీ జూబ్లీహిల్స్‌కు బదిలీ చేశారని తెలిపారు. చంపేస్తానని బెదిరించడంతో పాటు విచక్షణ రహితంగా దాడి చేశాడని.. ఇది హత్యాయత్నం బీఎన్ఎస్ నంబర్- 109 కిందకే వస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించేందుకు హైకోర్టుని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంత సమయం కోరారు

# ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భారీ కుంభకోణం ఉంది

ఎమ్మెల్యే మాధవరం

**కూకట్ పల్లి:**వంద రోజులో ఆరు గ్యారెంటీల 420 సంక్షేమ పథకాలు అందిస్తామని వెయ్యి రోజులైనా ఏమీ జరగలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి గద్దెనెక్కరు. నాలుగు వేల పెన్షన్లు, 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేశారు. వంద రోజుల్లో సంక్షేమ పథకాలు అందిస్తామని వెయ్యి రోజులైన జాడ లేదు. బిఆర్ఎస్ పార్టీ అధినేత పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుండి వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుపుతున్నామని అన్నారు.కేసీఆర్ శంకుస్థాపన చేసిన అభివృధి పనులకు రంగులు వేసుకుంటూ రిబ్బన్లు కట్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి . కెసిఆర్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఉచితంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఏమో 5 లక్షల రూపాయలు కడితే ఇందిరమ్మ ఇళ్ల ఇస్తామని అంటున్నాడు. నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు కట్టగలరా..? ఒకే ఇంట్లో భార్యకు డబుల్ బెడ్ రూం వస్తె భర్తకు ఇందిరమ్మ ఇళ్లు ఎలా కేటాయించారు. ఒకే ఇంట్లో ఇద్దరికి ఇండ్లు ఎలా కేటాయిస్తారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భారీ కుంభకోణం ఉంది. ప్రజలకు మరోసారి మోసం చేయడానికి రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధం అయింది. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన పెన్షన్లు ,తులం బంగారం బాకీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలి. అబద్ధాల హామీలతో గద్దెనెక్కినటువంటి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ఇందిరమ్మ ఇండ్లలో స్థానిక ఎమ్మెల్యేను పిలవకుండానే లాటరీ తీస్తున్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వన్నీ ప్రశ్నిస్తే ఎమ్మెల్యేలను ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఇచ్చేవరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు

# కేబినెట్ లోకి మహేష్ గౌడ్...

**హైదరాబాద్, ఆగస్టు 31:**మంత్రి కొండా సురేఖకు సంబంధించిన అంశంపై ఏఐసీసీ పెద్దలతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 3న ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో ప్రధానంగా సురేఖను క్యాబినెట్ నుంచి తొలగించడం, మంత్రివర్గంలో విస్తృత మార్పులు చేయడం కోసం కావచ్చని కాంగ్రెస్ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే క్రమశిక్షణా కమిటీ నివేదిక.. ఏఐసీసీకి అందడంతో సెప్టెంబరు 3న జరిగే సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటారనే ప్రచారం కూడా జరుగుతోంది. అలాగే, టీపీసీసీ చీఫ్‌కు మంత్రి పదవి ఇస్తారనే ఊహాగానాలు జోరందుకున్నాయి.తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో రాజకీయం మరింత వేడిక్కింది. ఓవైపు మంత్రి కొండా సురేఖ వ్యవహారం అధిష్ఠానం వద్దకు చేరడం, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో క్యాబినెట్ విస్తరణ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబర్ 3న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీ వెళ్తున్నారని.. అధిష్టాం నుంచి వారికి పిలుపు వచ్చినట్టు కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. విదేశీ పర్యటనలో ఉన్న ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి కేసీ వేణుగోపాల్ సెప్టెంబర్ 1న ఢిల్లీకి తిరిగి రానున్నారని, అనంతరం తెలంగాణ వ్యవహారాలపై దృష్టి సారించనున్నారని సమాచారం.

ఢిల్లీలో సెప్టెంబర్ 3న జరగనున్న చర్చల్లో కొండా సురేఖ వ్యవహారంతోపాటు క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా కీలక నిర్ణయం తీసుకుంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి కొండా సురేఖ వివాదానికి సంబంధించి ఇప్పటికే క్రమశిక్షణ కమిటీ నివేదిక ఏఐసీసీకి చేరింది. దీనిపై హైకమాండ్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ, సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షులను ఢిల్లీకి రప్పించడం సురేఖపై చర్యలు తీసుకోవడానికేనా? లేక మొత్తంగా క్యాబినెట్‌లో మార్పులు, చేర్పులు, పార్టీ వ్యవహారాలపై సమగ్ర చర్చ కోసమా? అన్న చర్చ జరుగుతోంది.ఒకవేళ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తే ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్నది కూడా చర్చకు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. పునర్వ్యవస్థీకరణలో భాగంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌ను క్యాబినెట్‌లోకి తీసుకోవాలన్న ప్రతిపాదనలు ముందు నుంచే ఉన్నాయి. కానీ, ఆయనకు మంత్రి పదవి ఇస్తే.. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరికి అవకాశం ఇస్తారే అనే చర్చ కూడా పార్టీ వర్గాల్లో జరుగుతోంది. పీసీసీ అధ్యక్ష పదవి ఎస్టీ, బీసీల్లో ఒకరికి దక్కవచ్చని.. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. అంతేకాదు, ఇంకో మంత్రికి కూడా ఉద్వాసన ఉంటుందని, ఆ స్థానంలో మరొకరిని తీసుకుంటారనే ప్రచారంం కూడా ఉంది. ఇదే సమయంలో శాఖలను కూడా మార్చుతారని సమాచారం.

**మాకో పదవి అంటున్న మరింత మంది**

ఎన్నికలకు ముందు జూపల్లి కృష్ణారావు.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వంటి వారు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. వారికి ఆర్థిక బలం ఉంది కాబట్టి ఎన్నికల్లో గెలిచారు. అలా ఎన్నికల్లో గెలిచిన కొత్తవారు ఈసారి కాంగ్రెస్ పార్టీలో చాలామంది ఉన్నారు. కానీ వారందరినీ పక్కనపెట్టి కృష్ణారావుకు.. శ్రీనివాసరెడ్డికి మంత్రి పదవులు దక్కాయి. శ్రీనివాసరెడ్డి చేతిలో అత్యంత కీలకమైన రెవెన్యూ.. సమాచార పౌర సంబంధాల శాఖ ఉంది. కృష్ణారావు చేతిలో ఎక్సైజ్ శాఖ ఉంది. పార్టీలు మారి వచ్చిన వారికి టికెట్ ఇవ్వడమే కాకుండా.. చివరికి మంత్రి పదవులు కూడా ఇచ్చారు కొద్దిరోజులుగా కాంగ్రెస్ పార్టీలో కొంతమంది ఎమ్మెల్యేలు అంతర్గతంగా చేస్తున్న ఆరోపణలు. ఇందులో నిజం లేకపోలేదు. కాకపోతే పార్టీ భారాన్ని మొత్తం భుజాన వేసుకొని నడిపించడం అంత ఈజీ కాదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లోకి వచ్చిన తర్వాతనే పార్టీ దూకుడు పెరిగింది. వేగం పెరిగింది. ఆయన పిసిసి అధ్యక్షుడు అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. కెసిఆర్ కొట్టిన దెబ్బలకు ఇంకొక పార్టీ అయితే లేచేది కాదు. కానీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జవసత్వాలు నింపి ఏకంగా పోటీలో నిలపాడు. అంతేకాదు కెసిఆర్ కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ నే అని నిరూపించాడు. బిజెపి గులాబీ పార్టీతో కలుస్తుంది అని ప్రచారం జరుగుతున్న వేళ.. ఎన్నికలను తనకు అనుకూలంగా మార్చుకొని.. విజయం సాధించేలా చేశాడు రేవంత్ రెడ్డి.అధికారంలోకి వచ్చిన తర్వాత చాలామంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరు మారింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డికి దక్కుతున్న గౌరవాన్ని చూసి చాలామంది అసూయ పడుతున్నారు. ఈ క్రమంలోనే తమకు మంత్రి పదవులు కావాలని డిమాండ్ చేస్తున్నారు.



సహజంగానే కాంగ్రెస్ పార్టీలో అంతర్గత తగాదాలు ఎక్కువగా ఉంటాయి. ఆ పార్టీలో వ్యక్తిగత ప్రజాస్వామ్యం కూడా అధికంగా ఉంటుంది. అందువల్లే నిత్యం పదవుల కోసం కొట్లాటలు జరుగుతూనే ఉంటాయి. కాంగ్రెస్ పార్టీలో ఇది కొత్తది కాకపోయినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇది ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి.. భారతీయ జనతా పార్టీకి ఆయుధంగా మారింది. రేవంత్ రెడ్డి బలమైన నాయకుడు కావడంతో.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అసమ్మతిని ఎగదోసి రేవంత్ రెడ్డిని బలహీనపరిచే కుట్రలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. అనిరుద్ రెడ్డి.. అద్దంకి దయాకర్.. ఇంకా కొంతమంది నాయకులు మంత్రి పదవుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేశారు. అనేక రకాలుగా లాబీయింగ్ చేపట్టారు. చివరికి కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి సొంతంగా పార్టీ పెట్టుకున్నారు. ఇంకా చాలామంది నాయకులు.. పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నాలలో భాగంగా రేవంత్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ కోరుకున్నట్టుగానే రేవంత్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. అయితే ఇది ఆ నాయకులకు ఏమాత్రం లాభం చేకూర్చకపోగా.. కాంగ్రెస్ పార్టీ మరింత బలహీనం కావడానికి కారణమవుతోంది. ఒకవేళ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడున్న పరిస్థితుల్లో బలహీనమైపోతే.. ఇక జన్మలో తెలంగాణలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కాకముందే కొంతమంది ఎమ్మెల్యేలు పక్క చూపులు చూడటం ఆందోళన కలిగిస్తోంది. అయితే ఆ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి మాట్లాడకపోవడమే ఇంతటి పరిస్థితికి కారణమైందని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా ముంచుకుపోయింది లేదని.. ఎందుకైనా మంచిది రేవంత్ రెడ్డి వాళ్లతో మాట్లాడి.. సమస్యలు పరిష్కరిస్తేనే కాంగ్రెస్ పార్టీ ఈ ముసలం నుంచి బయటపడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

